# భారీ కుంభకోణం

- భారీ కుంభకోణాన్ని బయటపెట్టిన కేటీఆర్
- తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చేసిన 8,888 కోట్ల భారీ కుంభకోణం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపణ
- అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే భారీ భూకుంభకోణం
- సీఎం బామ్మర్ది సృజన్‌రెడ్డి కంపెనీకి అర్హతలు లేకున్నా వేలకోట్ల విలువైన పనులు



**హైదరాబాద్, సెప్టెంబర్ 21, నవభూమి ప్రతినిధి-** మొత్తం తెలంగాణలో రేవంత్ అవినీతి కుటుంబ కథా చిత్రం నడుస్తుంది ఈరోజు 8,888 కోట్ల రూపాయల అమృత్ టెండర్ల కుంభకోణం గురించి సాక్షాలతో బయటపెడుతున్నం. ఈ 8, 888 కోట్ల రూపాయల భారీ అవినీతికి రేవంత్ రెడ్డి తెర లేపారు అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే ఇంత పెద్ద భారీ కుంభకోణానికి రేవంత్ రెడ్డి పాల్పడ్డారు తాను బాధ్యతలు నిర్వహిస్తున్న పురపాలక శాఖ కేంద్రంగా రేవంత్ రెడ్డి ఈ కుంభకోణాన్ని చేశారు. ఈ భారీ కుంభకోణంతో రేవంత్ రెడ్డి పదవీ కోల్పోయి అవకాశం ఉన్నది. ముఖ్యమంత్రి బామ్మర్ది సూదిని సృజన్ రెడ్డి కంపెనీకి అర్హతలు లేకున్నా వేలకోట్ల రూపాయలు పనులను కట్టబెట్టారు ఇండియన్ హ్యూమ్ పైప్ అనే కంపెనీని పిలిపించి బెదిరించి ఆ కంపెనీ పేరుతో టెండర్లను కట్టబెట్టారు పేరుకే ఇండియన్ హ్యూమ్ పైప్ కంపెనీ అయినా రేవంత్ రెడ్డి బావమరిది కోసం ఈ టెండర్లను కట్టబెట్టారు ఇందులో టెండర్ దక్కించుకున్న ఇండియన్ హ్యూమ్ పైప్ కంపెనీతో రేవంత్ రెడ్డి బావమరిది కంపెనీతో జాయింట్ వెంచర్ పేరుతో డ్రామాకి తెరలేపారు 1137 కోట్ల రూపాయల కాంట్రాక్టు గెలుచుకున్న తర్వాత ఆ కంపెనీ 20 శాతం పని చేస్తుంది అంట ముఖ్యమంత్రి బావమరిది మాత్రం 80% వెయ్యి కోట్ల పని చేస్తుంది అంటఐ హెచ్ పి అనే కంపెనీ ఈ మేరకు సెబికి సమాచారం ఇచ్చింది ఈ కంపెనీని శిఖండి సంస్థగా అడ్డుపెట్టుకొని అనుముల రేవంత్ రెడ్డి, సూదిని సృజన రెడ్డి ప్రజాధనాన్ని కొల్లగొడుతున్నారు ముఖ్యమంత్రి స్వయంగా అధికారుల పైన ఒత్తిడి తీసుకువచ్చి ఈ కాంట్రాక్టులు కట్టబెట్టారు ముఖ్యమంత్రి బాధ్యతలు నిర్వహిస్తున్న పురపాలక శాఖ కేంద్రంగా ఈ భారీ అవినీతికి తేర లేపారు ఆఫీస్ ఆఫ్ ప్రాఫిట్ చట్టం, అవినీతి నిరోధక చట్టం 7,11,13 నిబంధనల మేరకు రేవంత్ రెడ్డి విచారణ ఎదుర్కోవాల్సి వస్తుంది రేవంత్ పదవి కొల్పోతారు తన కుటుంబ సభ్యులకు లబ్ధి చేకూరిస్తే ఆశ్రితపక్షపాతం చూపిస్తే ఈ చట్టం ప్రకారం శిక్షార్హులు ఇవే చట్టాల కింద సోనియాగాంధీ తన పదవిని కోల్పోయింది 2006లో సోనియా గాంధీ నేషనల్ అడ్వైజరి కౌన్సిల్ చైర్పర్సన్ గా పదవిలో ఉన్నందుకు ఈ చట్టం ప్రకారం మన పదవిని కోల్పోయింది కర్ణాటక మాజీ సీఎం యడ్యూరప్ప కూడా అక్రమ మైనింగ్ అనుమతులు తన కుటుంబ సభ్యులకు ఇచ్చినందుకు ముఖ్యమంత్రి పదవి కోల్పోయారు మహారాష్ట్ర ముఖ్యమంత్రి 2011లో అశోక్ చవన్ ఆదర్శ కుంభకోణంలో తన పదవి కోల్పోయారు బావమరిది కళ్ళల్లో సంతోషం కోసం రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని దోచుకుంటున్నారు తన ఇంట్లో లంకె బిందలు నింపుకోవడం కోసం అక్రమ టెండర్లకు ముఖ్యమంత్రి తెరలేపారు రేవంత్ రెడ్డి అమృత్ టెండర్ల లో పిలిచిన 8888 కోట్ల రూపాయల టెండర్ల వివరాలను ప్రభుత్వం బయట పెట్టడం లేదు ఇండియన్ హ్యూమన్ పైప్ కంపెనీ స్టాక్ ఎక్స్ఛేంజి లకు సమాచారం ఇవ్వాల్సిన గత్యంతరం నేపథ్యంలోనే ముఖ్యమంత్రి బావమరిది సృజన్ రెడ్డి రెడ్డికి దక్కిన వందల కోట్ల రూపాయల టెండర్ బయటకు వచ్చింది వీటికి సంబంధించిన ఒక్క జీవో కూడా ప్రభుత్వం వెబ్సైట్లో పెట్టడం లేదు టెండర్ల తాలూకు పూర్తి సమాచారాన్ని ప్రజల ముందు ఉంచాలని డిమాండ్ చేస్తున్నాం రేవంత్ రెడ్డి చేస్తున్న అనేక కుంభకోణాలకు సంబంధించిన వివరాలను ప్రజల ముందు వరుసగా ఉంచుతాం కొడంగల్ ఎత్తిపోతల పథకం, ఫోర్ బ్రదర్స్ సిటీ వంటి కుంభకోణాలను ప్రజల ముందు ఉచితం బావమరిదికి అమృతం పంచుతూ తెలంగాణ ప్రజలకు విషాన్ని పంచుతున్న రేవంత్ రెడ్డిని ప్రజల ముందు ఎండగడతాం సృజన్ రెడ్డి కంపెనీకి ఉన్న లాభం కేవలం రెండు కోట్లే రెండు కోట్ల కంపెనీ వెయ్యికోట్ల పనులు చేస్తుంది అంట పబ్లిక్ లిస్టెడ్ కంపెనీ అయిన ఐహెచ్ పి కంపెనీ కేవలం 200 కోట్లు పనిచేస్తుందట బావమరిది కంపెనీకి 1100 కోట్ల పనులు ఇచ్చి జీవోలు ఎందుకు వెబ్సైట్లో పెట్టడం లేదు రేవంత్ రెడ్డి చెప్పాలి రెండు కోట్ల కంపెనీకి వెయ్యి కోట్లు టెండర్ అప్పజెప్పి ఈ విషయాన్ని ఎందుకు రేవంత్ రెడ్డి దాస్తున్నారో చెప్పాలి ఇందులో ముఖ్య మంత్రి ఒత్తిడి మేరకే ఈ టెండర్ల గోల్మాల్ జరిగింది ఈ రాష్ట్రంలో బయటకు సమాచారం రాని అక్రమాలు ఎన్నో ఉన్నాయి అమృత్ పథకం అనేది కేంద్ర ప్రభుత్వం యొక్క పథకం అందుకే ఈ టెండర్లు జరిగిన అభివృద్ధి అక్రమాల పైన నిన్న కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రులకు లేఖ రాశాము ఈ టెండర్లలో జరిగిన అక్రమాలను తేల్చాలని కోరాము భారతీయ జనతా పార్టీకి ఇద్దరు కేంద్ర మంత్రులు 8 మంది ఎంపీలు ఉన్న కేంద్ర ప్రభుత్వ అమృత్ పథకం జరిగిన అక్రమాల పైన ఎందుకు మాట్లాడటం లేదు బిజెపి కుమక్కు కాకుంటే పూర్తిస్థాయి ఎంక్వైరీ విచారణకు కేంద్రం ఆదేశించాలి అమృత్ టెండర్లను వెంటనే రద్దు చేయాలి ఈ విషయంలో కాంగ్రెస్ బిజెపి కుమ్మక్కు కాకుంటే, బిజెపికి చిత్తశుద్ధి ఉంటే కేంద్రం పరిధిలోని ఈ పథకం లో జరుగుతున్న అవినీతిపైన వెంటనే విచారణకు ఆదేశించాలి లేకుంటే రేవంత్ రెడ్డికి కేంద్రంలోని బిజెపి నేతలకు అవినీతితో సంబంధం ఉంది అనుకోవాల్సి వస్తుంది ఈ విషయంలో స్పందించకుంటే మీ కుమ్మక్కు రాజకీయాలు అర్థమవుతాయి.

బిజెపి ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి రెడ్డి మాట్లాడిన తర్వాత కేంద్రం నుంచి వచ్చిన ఆదేశాల మేరకు బిజెపి మౌనం వహించింది కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ తనకు నచ్చిన విచారణ సంస్థతో ఈ అంశంలో విచారణ చేయించాలి రాష్ట్రంలో బిజెపి కాంగ్రెస్ మధ్యలో ప్రేమ కథ నడుస్తుంది అందుకే బిజెపి ఎంపీ రఘునందన్ రావు, బిజెపి ఎమ్మెల్యే రాజాసింగ్లు ముఖ్యమంత్రి శుద్ధపూస అంటూ మాట్లాడుతున్నారు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కాపాడే ప్రయత్నం చేస్తున్నారు

పేదరికాన్ని పారద్రోలేలా గ్రామ సంఘాల పర్యటన 2



నవభూమి
తెలంగాణ
అనుబంధం
22 సెప్టెంబర్,2024 ఆదివారం పేజీలు:8
www.epaper.navabhoomi.in

## సామాన్య ప్రజలు సంతోషపడేలా
# పని చేయాలి

- రెవెన్యూ వ్యవస్థలో మార్పు రావాలి
- ప్రభుత్వ భూములను పరిరక్షించాలి
- ప్రతి గ్రామానికి రెవెన్యూ అధికారి రెవెన్యూ వ్యవస్థ పునరుద్దరణ
- సెక్రటేరియెట్ రెవెన్యూ ముఖ్య కార్యదర్శి కార్యాలయంలో లీగల్‌సెల్
- రెవెన్యూ సంఘాల సమావేశంలో రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబర్ 21, నవభూమి ప్రతినిధి-** ప్రజాపాలనలో ప్రజలు కేంద్ర బిందువుగా తమ ప్రభుత్వ నిర్ణయాలు, ఆలోచనలు ఉంటాయని వాటిని దృష్టిలో పెట్టుకుని సామాన్య ప్రజలు సంతోషపడేలా రెవెన్యూ శాఖలోని అధికారులు, సిబ్బంది సమష్టిగా చిత్తశుద్ధితో పని చేయాలని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రెవెన్యూ శాఖలోని ఐదు సంఘాలతో శనివారం నాడు సచివాలయంలో మంత్రి సమావేశం



నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ "మీ పని తీరు మరింత మెరుగు పడాలి. గతంలో పని చేసిన విధానం వేరు, ఇప్పుడు వేరు. ఏమైనా ఉంటే పాత వాసనలు పక్కకు పెట్టండి. నిజాయితీ, నిబద్ధతతో పారదర్శకంగా పనిచేయండి. రెవెన్యూ యంత్రాంగం పాజిటివ్ దృక్పథంతో పని చేస్తూ ప్రజల్లో ఒక నమ్మకాన్ని కల్పించాలి, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలి. మాది ఎంప్లాయిస్ ఫ్రెండ్లీ ప్రభుత్వం. ఎవరిమీద వ్యక్తిగత కోపాలు లేవు. మా తపన అంతా ఈ పేద ప్రజానీకానికి మేలు చేయాలన్నదే. రాబోయే రోజుల్లో రెవెన్యూ వ్యవస్థలో స్పష్టమైన మార్పు కనిపించాలి. ప్రభుత్వానికి రావలసిన ప్రతి రూపాయి రావాల్సిందే, ప్రతి అంగుళం రావాల్సిందే, గజం భూమి కూడా కబ్జాకు గురి కావొద్దు. ప్రభుత్వ భూములను కాపాడే విషయంలో ఏ మాత్రం రాజీ పడకుండా న్యాయపరంగా గట్టిగా వ్యవహరించాలి. ఈ విషయంలో సరైన సూచనలు, సలహాలు ఇవ్వడానికి వీలుగా సచివాలయంలోని రెవెన్యూ ముఖ్య కార్యదర్శి కార్యాలయంలో ప్రత్యేకంగా లీగల్ సెల్ ను ఏర్పాటు చేస్తాం. గత ప్రభుత్వం తగిన ప్రత్యామ్నాయాలు సూచించకుండా వీఆర్ఓ, వీఏఓ వ్యవస్థను రద్దు చేయడం వల్ల, గ్రామీణ ప్రాంతాలలో రెవెన్యూ వ్యవస్థ లేకుండా పోయిందని, ప్రతి గ్రామానికి ఒక రెవెన్యూ అధికారి ఉండేలా రెవెన్యూ వ్యవస్థను



పునరుద్ధరిస్తాం. ఈ సమావేశంలో రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీ నవీన్ మిత్తల్ పాల్గొన్నారు. తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఛైర్మన్ శ్రీ వి. లచ్చి రెడ్డి, ట్రెసా అధ్యక్షులు శ్రీ వంగా రవీందర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర సివిల్ సర్వీసెస్ డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీ కే. చంద్ర మోహన్, తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ ఏలూరి శ్రీనివాస్, తెలంగాణ తహసీల్దార్స్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ రాములు తదితరులు పాల్గొన్నారు. ఎన్నికల సమయంలో బదిలీలు అయిన తహసీల్దార్లను పాత స్థానంలోనే కొనసాగించాలని అలాగే ఎమ్మార్వో, ఆర్డీవో పదోన్నతులు, స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ల



పదోన్నతులు, తహసీల్దార్ల ప్రభుత్వ కార్యాలయాలకు శాశ్వత భవనాలు, వాహనాల అద్దె బకాయిలు తదితర అంశాలను ఆయా సంఘాల ప్రతినిధులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. అదే విధంగా ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన రెవెన్యూ చట్టం ముసాయిదాను స్వాగతించారు. అలాగే %జాబ్% కోటా కింద 13 సంవత్సరాల పైబడి సర్వీస్ పూర్తి చేసుకున్న డిప్యూటీ కలెక్టర్లకు క్యాడర్‌ల కన్ఫర్మేషన్ పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. ఆర్థికేతర సమస్యలను తక్షణమే పరిష్కరిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఈ నెల 29వ తేదిన రాష్ట్రంలో ఉన్న ఎమ్మార్వో స్థాయి అధికారులతో, అక్టోబర్ 6వ తేదీన ఆర్డీవోలు, అదనపు కలెక్టర్లు, స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్లతో సమావేశం నిర్వహిస్తున్నామని తెలిపారు.

## కౌడిపల్లిలో కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళి



**కౌడిపల్లి (నవభూమి):-** మండల కేంద్రమైన కౌడిపల్లిలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో స్వాతంత్ర సమరయోధుడు, తెలంగాణ తొలితరం ఉద్యమ నాయకుడు కొండ లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. కౌడిపల్లి మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు పిప్కె నర్సింలు ఆధ్వర్యంలో సంఘం నాయకులు కౌడిపల్లి లోని పద్మశాలి సంఘం స్థలం షెడ్డు వద్ద కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లు అర్పించారు. కొండా లక్ష్మణ్ బాపూజీనీ ఆదర్శంగా తీసుకుని అతని అడుగు జాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. పద్మశాలీలు ఐక్యంగా ఉండి హక్కులను సాధించుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం జిల్లా యువత ఉపాధ్యక్షులు సంభారపు తిరుమలేష్, నాయకులు పద్మ దుర్గయ్య, సగ్గెం భీమేశ్వర్, మంత్రి కృష్ణ, పోల పురుషోత్తం, పోల నవీన్, పోల మహేష్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌జిఎఫ్ఐకి ఎంపికైన నవోదయ విద్యార్థులు



**చొప్పదండి,సెప్టెంబర్ 21 (నవభూమి):** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా పోటీలకు ముగ్గురు నవోదయ విద్యార్థులు ఎంపికైనట్లు నవోదయ ప్రిన్సిపల్ మంగతాయారు తెలిపారు. జాతీయస్థాయి క్రీడలలో 8 మంది విద్యార్థులు పాల్గొనగా ముగ్గురు విద్యార్థులు ఎంపికైనట్లు వివరించారు. న్యూఢిల్లీ నవోదయ విద్యాలయ సమితి తరపున హాండ్ బాల్ పోటీలలోవీరు ప్రాతినిధ్యం వహిస్తారని పేర్కొన్నారు. బి.పల్లవి(8వ తరగతి),శశాంక్(11వ తరగతి),మని చరణ్(11వ తరగతి) ఎంపికయ్యారని,వీరికి శిక్షణ ఇచ్చిన పి ఈ టి రాధికను,విద్యార్థులను అభినందించారు. చొప్పదండి నవోదయ విద్యాలయం విద్యార్థులను చదువుతోపాటు అన్ని రంగాలలో సర్వతో ముఖాభివృద్ధికి పాటు పడుతున్నదని చెప్పారు. ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థులందరూ తమ బంగారు భవిష్యత్తు కోసం నవోదయ ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## యూనియన్ బ్యాంకు వద్ద చోరీ

**చొప్పదండి, సెప్టెంబర్ 21 (నవభూమి):** బ్యాంకులో అవసరాల నిమిత్తం కుదువబెట్టి డబ్బులు తీసుకుందామని తెచ్చిన బంగారం చోరీకి గురయిన సంఘటన శనివారం చొప్పదండి లో జరిగింది. చొప్పదండి మండలం భూపాల పట్నం గ్రామానికి చెందిన రాధ అనే మహిళ 6 తులాల బంగారు ఆభరణాలు తీసుకొని యూనియన్ బ్యాంక్‌కు వెళ్ళింది. వాటిని తాకట్టు పెట్టి లోన్ తీసుకునేందుకు అవసరమైన జిరాక్స్ ల కోసం బయటకు వెళ్లిరాగా 6 తులాల బంగారం ఉన్న ప్లాస్టిక్ కవర్ మాయమైంది.ఎవరో గుర్తు తెలియని వ్యక్తి తన బంగారం చోరీ చేశారని రాధ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ జి.అనూష తెలిపారు.

# పేదరికాన్ని పారద్రోలేలా గ్రామ సంఘాలు

- సామాజిక ప్రగతిలో ప్రతి సభ్యురాలు నా బాధ్యత
- డిఆర్డిఓ శ్రీనివాసరావు





**నర్సాపూర్ నవభూమి:** సహజ వనరుల ఆధారంగా జీవనోపాధిని పెంచుకొని భవిష్యత్తులో పేదరికాన్ని పారద్రోలేలా గ్రామ సంఘాలు పనిచేయాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సిహెచ్ శ్రీనివాసరావు స్పష్టం చేశారు. శనివారం నాడు కొల్చారం మండల సమైక్యలో 16వ వార్షిక మహాసభ సమావేశం నిర్వహించుకోగా . ఇట్టి సమావేశానికి ముఖ్యఅతిథి గా పి,డి,డిఆర్డిఏ శ్రీనివాసరావు హాజరై నాలుగు అంశాలను వివరించారు . ఆర్థిక సామాజిక ప్రగతి అంశాలపై ప్రసంగిస్తూ ఆర్థిక ప్రగతిలో ఇందిరా మహాశక్తి లో భాగంగా సంవత్సరంకుగాను బ్యాంక్ లింకేజ్ 130 శాతం రుణాలు ఇప్పించడం,ప్రతి గ్రామ సంఘంలో 0.5% ఎన్ పిఏ కన్న తక్కువ ఉండాలని, ప్రతి గ్రామంలో సంవత్సరంలో 20 మంది కుటుంబాలు నెలకి 10000 నుండి 30000 వరకు సుస్థిరాదాయం వచ్చేలా వ్యాపారాలను చేయాలని, సామాజిక ప్రగతిలో ప్రతి సభ్యురాలు నా మొక్క నా బాధ్యత కార్యక్రమంలో మండలంలో ని 7482 మంది సభ్యులతో మొక్కలను నాటించాలని సూచించారు . ఇలాంటి కార్యక్రమాల వల్ల సామాజిక అభివృద్ధి కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో, డి పి ఎం లు జాన్ కెనడి, ఐబీ , ఫామ్ డిపిఎం ప్రకాష్, ఎంపీడీవో కృష్ణవేణి ఏపీఎం సుశీల్వా, సీసీలు వెంకటేష్, సబిత, విజయలక్ష్మి, తనుజ, ఐసిడిఐసి సుప్రవైజర్. అకౌంటెంట్, లాస్య అధ్యక్షురాలు, శ్వేత, మౌనిక శాంత అశ్విని, వివిధ గ్రామ సంఘాల అధ్యక్షులు సభ్యులు పాల్గొన్నారు.

# మెదక్‌లో కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళులు

- తెలంగాణ రాష్ట్ర సాధనలో అలుపెరుగని యోధుడు కొండ లక్ష్మణ్ బాపూజీ
- పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు మ్యాకల జయ రాములు

**మెదక్ ప్రతినిధి నవభూమి-** స్వాతంత్ర సమర యోధుడు, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అహర్నిశలు పోరాటం చేసిన మహనీయుడు కొండ లక్ష్మణ్ బాపూజీ అని మెదక్ జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు మ్యాకల జయ రాములు అన్నారు. శనివారం కొండ లక్ష్మణ్ బాపూజీ 12వ వర్ధంతి ని పురస్కరించుకుని మెదక్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి జిల్లా అధ్యక్షులు మ్యాకల జయ రాములు ఆధ్వర్యంలో పూలమాల వేసి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమం తో పాటు తెలంగాణ రాష్ట్ర సాధనకు ఆయన ఎంతో కృషి చేశారని అభివర్ణించారు. ఆనాడు 97 సం. వయసులో సైతం రాష్ట్ర సాధన కోసం నిరాహార దీక్ష చేసిన మహనీయుడు కొండ లక్ష్మణ్ బాపూజీ అని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరం ఆశయ సాధన లో ముందుకు సాగాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ,ప్రధాన కార్యదర్శి విశ్వనాథం, పట్టణ అధ్యక్షులు చెన్న రాం చందర్,సంఘం బాధ్యులు



శ్రీధర్,బొద్దుల కృష్ణ,లక్ష్మీ నారాయణ,రమేష్,శ్రీనివాస్, నర్సింలు, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

# పెళ్లయిన ఆడపిల్లలకు అండగా నిలిచిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం

- పిఎసిఎస్ చైర్మన్ సతీష్ రెడ్డి

**వికారాబాద్ సెప్టెంబర్ 21 నవభూమి జిల్లా ప్రతినిధి-** పెళ్లయిన ఆడపిల్లలకు ఇంటి పెద్ద దిక్కుల రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని త్వరలో లక్ష రూపాయలు తో పాటు తులం బంగారం షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి పథకంలో వచ్చే నెల నుంచి ప్రారంభిస్తారు అని పిఎసిఎస్ చైర్మన్ సతీష్ రెడ్డి పేర్కొన్నారు శనివారం పూడూర్ మండల కేంద్రంలో రైతు వేదిక లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం షాదీ ముబారక్ పథకం ద్వారా కేవలం లక్ష రూపాయలు మాత్రమే ఇచ్చిందని ఇప్పుడు రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో షాదీ ముబారక్ పథకం ద్వారా లక్ష రూపాయలు తో పాటు తులం బంగారం ఇవ్వడానికి ముఖ్యమంత్రి అంగీకరించాలని ఆయన తెలిపారు ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాల మేరకు ఆరు గ్యారెంటీ బతకాలను పకడ్బందీగా అమలు పరుస్తూ ఇచ్చిన మాట నిలుపుకునే పార్టీ కాంగ్రెస్ పార్టీ ఒకటేనని ఆయన అన్నారు గతంలో పాలించిన బి ఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో ముంచిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వచ్చిన తర్వాత పెద్ద పెద్ద పరిశ్రమలు జిల్లాకు తీసుకువచ్చి అభివృద్ధి పరిచాలని నిర్ణయించాలని ఆయన అన్నారు వికారాబాద్ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తూ నిరుద్యోగులకు ఉపాధి కల్పించడానికి కర్మాగారాలు ఏర్పాటు చేస్తున్నట్లు



ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ భరత్ గౌడ్ ఎంపీడీవో పాండు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురేందర్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి మాజీ ఎంపిటిసి తాజ్ సల్మా బేగం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు రఘునాథ్ రెడ్డి మండలంలోని మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# ఆచార్య కొండా లక్ష్మణ్ బాపు వర్ధంతి సందర్బంగా నివాళులు అర్పించిన ఫోరమ్ నాయకులు



**సంగారెడ్డి బ్యూరో నవభూమి :** ఆచార్య కొండా లక్ష్మణ్ బాపు వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన ఫోరమ్ నాయకులు. స్వాతంత్ర్య సమరయోధుడు, తొలి తెలంగాణ ఉద్యమకారుడు సహకార సంఘాల ఉద్యమ కారుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపు వర్ధంతి సందర్భంగా శనివారం సంగారెడ్డి లో ఉన్న ఆయన విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి అధ్యక్షులు శ్రీధర్ మహేంద్ర, ఉపాధ్యక్షులు సజ్జద్ ఖాన్, ప్రధాన కార్యదర్శి అమిదిపురం మహేష్ కుమార్, సహా కార్యదర్శి పాండురంగం శ్రీకాంత్, కార్యవర్గ సభ్యులు సాయి వరాల పాల్గొన్నారు

# సంగారెడ్డిలో మిలాద్ ఉన్ నబి వేడుకలలో పాల్గొన్న టిజిఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి





**సంగారెడ్డి బ్యూరో నవభూమి:** మిలాద్ ఉన్ నబీ ని పురస్కరించుకొని సంగారెడ్డి పట్టణ కేంద్రంలోని నాల్సాబ్ గడ్డ మదీనా చౌరస్తాలో టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సహకారంతో కౌన్సిలర్ హఫీజ్ షేక్ షఫీ ఆధ్వర్యంలో ప్రత్యేక అలంకరణతో శుక్రవారం రాత్రి ఏర్పాటు చేసిన వేడుకల్లో పాల్గొన్న టిజిఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి జూలకంటి ఆంజనేయులు, రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శులు జయరెడ్డి, కూన సంతోష్ స్థానిక కాంగ్రెస్ నాయకులు తాహేర్, బాబా హష్మీ, ఆమెర్ , కార్యకర్తలు మైనార్టీ సోదరులు పాల్గొన్నారు....

# పిఆర్‌టియు ఆళ్లపల్లి మండలం నూతన కమిటీ ఎన్నిక

**ఆళ్లపల్లి సెప్టెంబర్ 12 నవభూమి:** జెడ్పీఎస్ఎస్ ఆళ్లపల్లి పాఠశాల నందు మండల అధ్యక్షులు కిషన్ గారి ఆధ్యక్షతన ఎల్ ఎఫ్ హెచ్ఎం ఎన్నికల అధికారిగా ఆళ్లపల్లి మండలానికి 2024 25 సంవత్సరానికి గాను నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది

# లబ్ధిదారుల ఇంటి వద్దకే సీఎం రిలీఫ్ ఫండ్, కళ్యాణలక్ష్మి చెక్కులు

■ సీఎం రిలీఫ్ ఫండ్,కల్యాణ లక్ష్మి చెక్కులను మంజూరు చేయించిన ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు











**కాటారం,సెప్టెంబర్ 21 నవభూమి ప్రతినిధి:** మంథని నియోజక వర్గం లోని కాటారం మండలానికి 25 కళ్యాణ లక్ష్మి చెక్కులు, మలహాల్ రావు మండలానికి 20 కల్యాణ లక్ష్మి చెక్కులు, మహాదేవపూర్ మండలానికి 21 కళ్యాణ లక్ష్మి చెక్కులను,సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు మంజూరు చేయించి శనివారం రోజున లబ్ధిదారుల చేతులకి అంద జేయడం జరిగింది. మల్హార్ రావు,కాటారం, మహాదేవపూర్ మండలాలకు చెందిన చెక్కులను వారి గ్రామం వద్దకే వచ్చి మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు శనివారం రోజు మలహర్ రావు మండలం మల్లారం, తాడిచెర్ల,ఇప్పలపల్లి, కుంభంపల్లి, చిన్నతుండ్ల,పెద్ద తుండ్ల, కొండంపేట, వల్లెం కుంట, రుద్రారం, కాటారం మండలం బయ్యారం, మేడిపల్లి, కాటారం, గారేపల్లి, చిధినపల్లి, ఆదివారంపేట,ప్రతాపగిరి,ధన్వాడ, సుందరాజిపేట, దేవరాంపల్లి, రేగులగూడెం, దామెరకుంట, విలాసాగర్, మాహాదేవ్ పూర్ మండలం మాహాదేవపూర్, రాపల్లికోట,సూరారం, బొమ్మపూర్, అన్నారం, పలుగుల,కాళేశ్వరం సంబంధించిన చెక్కులను లబ్ధిదారులకు శనివారం అందజేశారు.మంథని నియోజక వర్గంలోని పలు ఆస్పత్రి లలో అనారోగ్యంతో చికిత్స పొంది సహాయం కొరకు మంత్రి క్యాంప్ కార్యాలయంలో దరఖాస్తు దరఖాస్తు చేసుకున్న వారికి ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు వీరికి ప్రభుత్వం నుండి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంజూరు చేయించారు.ఇట్టి చెక్కులను మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు వారి ప్రభుత్వ వ్యక్తిగత సహాయకుడు ఆకుల చంద్రశేఖర్ వారి వారి గ్రామాలకు వెళ్లి వారి ఇంటి వద్దనే చెక్కులు అందచేశారు

# ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి





**సంగారెడ్డి బ్యూరో-నవభూమి:** సంగారెడ్డి జిల్లా కేంద్రంలో శనివారం నాడు జిల్లా పద్మ శాలి సంఘం ఆధ్వర్యంలో స్వాతంత్ర సమరయోధుడు, తొలి మలిదశ తెలంగాణ ఉద్యమ నాయకుడు, మాజీ మంత్రి, పద్మశాలి సమాజం ఆరాద్యుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 12 వ వర్ధంతిని ఘనంగా జరుపుకున్నారు . వర్ధంతిని పురస్కరించుకుని కొండా లక్ష్మణ్ ఉద్యానవన విశ్వావిద్యాలయం వద్ద సంగారెడ్డి జిల్లా పద్మశాలి సంఘం ప్రతిష్టించిన బాపూజీ విగ్రహనికి జిల్లా గౌరవ అధ్యక్షులు గొంట్యాల పందరి,జిల్లా అధ్యక్షులు కొప్పెరి వెంకట హరి హర కిషన్ ఆధ్వర్యంలో పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అధ్యక్షులు హరికిషన్ మాట్లాడుతూ బాపూజీ వర్ధంతిని ప్రభుత్వం అధికారికంగా జరపాలని, బాపూజీ జయంతి సెప్టెంబర్ 27 న సెలవు దినంగా ప్రకటించాలని కోరారు. ఈకార్యక్రమంలో విశ్వవిద్యాలయం ప్రిన్సిపాల్ సుచిత్ర, విశ్వవిద్యాలయం ఉద్యోగులు, జిల్లామహిళా అధ్యక్షురాలు గంజి మంజులత, ప్రధాన కార్యదర్శి తాటికొండ అశోక్, కోశాధికారి పోల పుండరీకం, వర్కింగ్ ప్రెసిడెంట్ నక్క రాఘావులు, ఉపాధ్యక్షులు, యాగ్ని మురళి, కొడపాక యాదగిరి, తాటికొండ వెంకటేశం, వెంకటాపురం జీవన్, వివిధ మండల, గ్రామ కుల భాంధవులు, బీసీ సంఘాలనాయకులు పాల్గొన్నారు

# కాంట్రాక్ట్ కార్మికుల హక్కుల పరిరక్షణ సంఘం





**రుద్రంపూర్ సెప్టెంబర్ 21 నవభూమి** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం ఏరియా వైస్ ప్రెసిడెంట్ గూడెల్లి యాకయ్య అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. గతం ఎన్నడూ లేని విధంగా సింగరేణి సంస్థలో కాంట్రాక్ట్ కార్మికుల వ్యవస్థ ఏర్పడ్డప్పుడు నుండి కూడా ప్రకటించని లాభాల వాటాలలో కాంట్రాక్ట్ కార్మికులను గుర్తించి వారికి కూడా ఎంతో కొంత ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకోవడం జరిగింది. దానికి ప్రతి సింగరేణి కాంటాక్ట్ కార్మికునికి 5000 రూపాయలు చొప్పున దసరా పండుగకు ముందే ఇవ్వాలని 12 కోట్ల 50 లక్షలు రూపాయలు ఇస్తున్నందుకు కాంట్రాక్ట్ కార్మికులు సంతోషాన్ని వెల్లబుచ్చుతూ ఈ రోజున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క గారు సింగరేణి సంస్థ సీ ఎం డీ బలరాం నాయక్, చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి మడిపల్లి కరుణాకర్ మాట్లాడుతూ కాంట్రాక్ట్ కార్మికులకు ఎంతో కొంత లాభాల వాటాలలో ఇవ్వాలని ఎన్నోసార్లు వినతిపత్రం ఇచ్చామన్నారు 5000 రూపాయలు ప్రకటించడంపై సంతోషాన్ని వెళ్ళబుచ్చారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా ఇందిరమ్మ రాజ్యం వచ్చిందని సరియైన జీతాలు లేక నానా వస్తువులు పడుతున్నారని వారి ఇబ్బందులను గుర్తించి 22 జీవో అమలు చేసి తక్షణమే వారికి జీతాలు పెంచాలని వచ్చే దీపావళికి అడ్వాన్స్ కూడా ఇప్పించాలని ప్రభుత్వం వారికి విజ్ఞప్తి చేస్తూ సిఎండి బలరాం గారికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమానికి వచ్చిన కాంట్రాక్ట్ కార్మికులకు జై సింగరేణి జై జై సింగరేణి అంటూ నినాదాలు చేస్తూ వారి యొక్క చిత్రపటాలకు పాలతో అభిషేకం చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో అనిల్, షకీల్, పాషా, హనుమంతు ప్రసాద్, చిట్టి బాబు, విజయ్, ఓదెలు, ఇబ్రహీం, రవి లతా కనక సుల్తానా తదితరులు పాల్గొన్నారు

# చేతి వృత్తుల వారికి ఆర్థిక చేయూతనందించండి



**రామకృష్ణాపూర్ 21 సెప్టెంబర్ నవభూమి:** చేతివృత్తుల వారికి ఆర్థిక చేయూతనివ్వాలని తెలంగాణ బలహీనవర్గాల సంక్షేమ సంఘం, (టీబీఎస్ఎస్)అధ్యక్షుడు, న్యాయవాది డా. రాజలింగు మోతె తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి శనివారం లేఖ రాశారు.తరతరాలుగా బడుగు జీవులు కులవృత్తిపై ఆధారపడి జీవనము కొనసాగిస్తున్నారని, రోజంతా కష్టపడి కులవృత్తి చేసిన కనీసం కడుపునిండా కూడా తినలేని పరిస్థితులవలన నేడు వారు కుల వృత్తులకు దూరమవుతున్నారని ఆ లేఖలో పేర్కొన్నారు.ప్రభుత్వం అందించే ప్రోత్సాహకాలు కూడా ప్రతి ఒక్కరికి అందడం లేదని తెలిపారు. నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరగడంతో చేతి వృత్తుల వారి పరిస్థితి దారుణంగా తయారయ్యిందన్నారు. ఎలాంటి హామీలు లేకుండానే ప్రభుత్వం అందించే రుణాలు కూడా వారికి దక్కని పరిస్థితులు ఉన్నాయని పేర్కొన్నారు.వారి ఆర్థికాభివృద్ధి కోసం వివిధ కార్పొరేషన్ల ద్వారా అందించే నిధులతో పాటు, యంత్రాలు, పరికరాలు అందించి వారికి అండగా నిలవాలని లేఖలో ముఖ్యమంత్రిని కోరారు.

# రక్తదానం చేయండి: ప్రాణాలను కాపాడండి




**మంచిర్యాల జిల్లా భీమారం ప్రతినిధి ఆగస్టు21 (నవభూమి):** భీమారం మండల కేంద్రంలోని నర్సింగాపూర్ గ్రామానికి చెందిన దుర్గం పెద్ద లింగయ్య(60) అనే వృద్ధుడు ప్రమాదవశాత్తు కాలు జారీ కింద పడ్డాడు ఈ ప్రమాదంలో వృద్ధుడి చెయ్యి విరిగింది. అది గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే మంచిర్యాలలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చేయి ఆపరేషన్ చేయడానికి రక్తం కావాలని డాక్టర్లు ఆయన కుమారుడికి సూచించారు. ఈ మేరకు వెంటనే అదే గ్రామానికి చెందిన జర్నలిస్ట్ కాసిపేట రవి, మరియు మెట్టుపల్లి సంతోష్, ఆయన మిత్రులను సంప్రదించగా వారు స్పందించి హుటాహుటిన మంచిర్యాల ప్రభుత్వహాస్పిటల్ కి వెళ్లి రక్త దానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రక్తదానం చేయండి ప్రాణాలు కాపాడండి. రక్తదానం చేయడం మా వంతు సహాయంగా పలువురు మిత్రులతో కలిసి రక్తదానం చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు వారు తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**సంగారెడ్డి బ్యూరో నవభూమి:** సంగారెడ్డి జిల్లా అల్లదుర్గం పోలీస్ స్టేషన్ సమీపంలోని శనివారం నాడు రెండు గంటల ప్రాంతంలో ముప్పారం ఫ్లైఓవర్ వద్ద ఎన్హెచ్ 161పై జరిగిన రోడ్డు ప్రమాదంలో మెదక్ జిల్లా టేక్మాల్ మండల్ కు చెందిన మహమ్మద్ కమర్ వయసు 52 సంవత్సరాలు జోగిపేట్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు కేసు వివరాలు టెక్మల్ గ్రామానికి చెందిన ఫరీనా బేగం వైఫ్ ఆఫ్ మహమ్మద్ కమర్ వైఎస్ 42 సంవత్సరాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు శనివారం మధ్యాహ్నం 1:00 సమయంలో కమర్ తన యొక్క ప్యాషన్ ప్లస్ బైక్ నెంబరు టీజి 35 0190 దానిపై అరవింద్ తండ్రి రం గయ్య తో కలిసి శంకరంపేట్ కి వెళ్లి తిరిగి టేక్మాల్ వస్తుండగా మార్గమధ్యంలో ముప్పారం బ్రిడ్జి వద్ద ముందుగా వెళుతున్న ఆటో కి బైక్ నడుపుతున్న కమార్ వెనుక వైపు నుండి తన బైక్ తో డ్యాష్ ఇవ్వగా కమర్ తలకు కాళ్లకు బలమైన గాయాలు అవడంతో చికిత్స నిమిత్తం జోగిపేట ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించారు. హాస్పిటల్లో చికిత్స పొందుతున్న కమర్ మృతి చెందినట్లు పోలీస్ లు తెలిపారు . కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# స్వరాష్ట్ర సాధనలో కొండా లక్ష్మణ్ బాపూజీదీ కీలకపాత్ర

- మండల కేంద్రంలో కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన మండల పద్మశాలి సంఘం సభ్యులు



**కాటారం,సెప్టెంబర్ 21 నవభూమి ప్రతినిధి:** కాటారం మండల కేంద్రం లోని గారెపల్లి చౌరస్తాలో కాటారం మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు దోమల సమ్మయ్య ఆధ్వర్యంలో స్వాతంత్ర సమరయోధుడు తెలంగాణ ముద్దుబిడ్డ పద్మశాలి కుల బాంధవుడు అయినటువంటి ఆచార్య శ్రీ కొండ లక్ష్మణ్ బాపూజీ 12 వ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు. పద్మశాలి సంఘం నాయకులు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో కొండా లక్ష్మణ్ బాపూజీది కీలకపాత్ర అని అన్నారు. 1969లో మంత్రి పదవిని సైతం వదులుకున్న త్యాగధనుడు అని కొనియాడారు.కొండా లక్ష్మణ్ బాపూజీ 12 వ వర్ధంతిని పురస్కరించుకొని శనివారం ఆయన సేవలను స్మరించుకున్నారు. నిజాం వ్యతిరేక పోరులో ఓ వైపు పాల్గొంటూనే, మరోవైపు బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా వందేమాతరం,క్విట్ ఇండియా ఉద్యమాల్లోనూ బాపూజీ భాగస్వామి అయ్యారని గుర్తుచేశారు. ఎమ్మెల్యేగా, డిప్యూటీ స్పీకర్గా,మంత్రిగా వివిధ హోదాల్లో ప్రజలకు సేవ చేయటంతో పాటు బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి బాపూజీ తపించారని



పేర్కొన్నారు.తెలంగాణ అస్తిత్వం, ఆత్మగౌరవం కోసం తన జీవితకాలం పోరాడిన తొలితరం నేత కొండా లక్ష్మణ్ బాపూజీ అని, ఆయన తెలంగాణకు నిత్య స్ఫూర్తి అని పద్మశాలి సంఘం అధ్యక్షుడు దోమల సమ్మయ్య పేర్కొన్నారు.తెలంగాణ కోసం మంత్రి పదవిని త్యాగం చేసిన బాపూజీ స్ఫూర్తి,తాను సాగించిన చివరిదశ తెలంగాణ సాధన పోరాటంలో ఇమిడి ఉన్నదని తెలిపారు. కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని పురస్కరించుకుని వారి కృషిని స్మరించుకున్నారు.ఈ కార్య క్రమంలో కాటారం మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు దోమల సమ్మయ్య,పద్మశాలి సంఘం నాయకులు మాచర్ల రాజేందర్,పులి అశోక్, కుసుమ సమ్మయ్య,కొండా వెంకటేశ్వర్లు,దాసరి గట్టయ్య, పల్నాటి బలరాం, మాచర్ల రాజయ్య,వలస వెంకటేశ్వర్లు,దోమల రాజశేఖర్,ఏలుగం రవీందర్,అమృత సంతోష్,దానం మొగిలి,పినగాని రమేష్,పద్మశాలి సంఘం నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజలను మోసం చేయడం గత పాలకుల నైజం

- హామీలు అమలు చేసేది కాంగ్రెస్సే
- మండలానికి 5700 బాండ్లు మంజూరు
- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లేశం గౌడ్



**నర్సాపూర్-నవభూమి:** హామీలను తుంగలో తొక్కి ప్రజలను మోసం చేయడం గత పాలకుల నైజం అని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులగారి మల్లేష్ గౌడ్ ఆరోపించారు. శనివారం నాడు కొల్చారం మండల పరిధిలోని కిష్టాపూర్ లో గ్యాస్ సబ్సిడీ బాండ్ లను మహిళా లబ్ధిదారులకు పంపిణి చేశారు. ఈ సందర్బంగా మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ మహిళల పట్ల అపారమైన గౌరవ మర్యాదలున్న పార్టీ ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అనిఅన్నారు.6 గ్యారెంటీల హామీతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ గ్యారంటీ రెంటీ హామీలను అమలుపరిచే దిశగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో ముందుకు వెళుతున్న సందర్భంలో కొల్చారం మండలానికి 5700 గ్యాస్ సబ్సిడీ బాండ్లు విడుదల కావడం జరిగిందన్నారు.

అట్టి బాండ్లను మండల వ్యాప్తంగా అన్ని గ్రామపంచాయతీ కార్యాలయంలో లబ్ధిదారులకు మహిళలకు పంచాయతి కార్యదర్శి తో పాటు గ్రామస్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో అందించడం జరుగుతుందన్నారు.

కిష్టాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామానికి మంజూరైన 216 గ్యాస్ సబ్సిడీ బాండ్లను లబ్ధిదారులకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లేష్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు పెద్ది శ్రీశైలం ఆధ్వర్యంలో అందించారు. ఈ సందర్భంగా మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ బాండ్ ల పంపిణి వల్ల మహిళలు చాలా సంతోషం వ్యక్తం చేస్తూ ఎన్నో ప్రభుత్వాలు చూసావు కానీ మాట ఇచ్చి నిలబెట్టుకున్నది రేవంత్ రెడ్డి ప్రభుత్వం మని పేర్కొన్నారు.గత ప్రభుత్వాలు



కల్లబొల్లి మాటలతో కాలం వెళ్లదీసి ఇచ్చిన హామీలను కూడా అమలు పరచకుండా విఫలమై నేడు ఈ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను తప్పుదోవ పట్టియాలని లేనిపోని ఆరోపణ చేయడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు.వారికి ఈ సందర్భంగా తీవ్రంగా హెచ్చరిస్తూ కోతల ప్రభుత్వం కాదు కాంగ్రెస్ అంటే చేతల ప్రభుత్వమని రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిరూపించిందని అన్నారు. ఇక ముందు కూడా మిగిలిన గ్యారెంటీలను సైతం అమలు పరచే దిశగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు. సి ఎం నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ పేద ప్రజలకు అండగా ఉంటుందని రాబోవు కాలంలో స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేశ దిశగా కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందన్నారు. ఇచ్చిన ఆరు గ్యారంటీలలో పార్టీల కతీతంగా లబ్ధిదారులకు బాండ్ల అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కిందన్నారు . నిరుపేదలకు సహాయం చేసే చాతగాక వారికీ అండగా నిలుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శిస్తున్న ప్రతిపక్ష నాయకుల్లారా ఖబర్దార్ అంటూ హెచ్చరించారు. సహాయాన్ని కూడా తప్పుదోవ పట్టిస్తూ ప్రజలను అయోమయానికి గురిచేయొద్దని హితవు పలికారుముఖ్యమంత్రి తీసుకునే ప్రతి నిర్ణయానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందని ఆ స్పందన చూసి జీర్ణించుకోలేని బీఆర్ఎస్ నాయకులు లేని పోని ఆరోపణ చేయడం సరియైన విధానం కాదని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లేష్ గౌడ్. కిష్టాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు పెద్ది శ్రీశైలం యాదవ్,కిష్టాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బసన్నగారి నర్సాగౌడ్,పెద్ది శ్రీనివాస్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ చాకలి ప్రభాకర్, యాదగిరి, పంచాయతీ కార్యదర్శి మమత , సిబ్బంది తదితరులు మహిళలు పాల్గొన్నారు.

# చొప్పదండిలో కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి



**చొప్పదండి,సెప్టెంబర్ 21 (నవభూమి):** పట్టణ పద్మశాలి కుల సంక్షేమ సంఘం అద్యక్షులు దండె రాజయ్య ఆద్వర్యంలోశనివారం కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోదులు, ప్రత్యేక తెలంగాణ ఉద్యమకారులు, పద్మశాలి ముద్దుబిడ్డ, కొండ లక్ష్మణ్ బాపూజీ చేసిన సేవలను కొనియాడారు. నేతన్నల కొరకు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కొరకు విశేషంగా కృషి చేశారని అన్నారు. కార్యక్రమంలో పట్టణ పద్మశాలి సంఘం అద్యక్షులు దండె రాజయ్య, ఉపాధ్యక్షులు వల్లాల నగేశ్, పవర్,లూం యాజమాన్య సంఘం అద్యక్షులు ఎన్నం మునిందర్, కౌన్సిలర్ లు మహేశుని సంధ్యమల్లేశం, దండె జమునక్రిష్ణ, దండె లింగన్న, ఎలిగేటి తిరుపతి, చేనేత సహకార సంఘం అద్యక్షులు అనుమల్ల నర్సయ్య, పెంటి భూమయ్య, సిరిపురం జనార్ధన్, కళ్యాడపు శ్రీనివాస్ , జక్కని మల్లేశం, పవర్ లూం కార్మిక సంఘం అద్యక్షులు మారంపల్లి నాగభూషణం, చేనేత సహకార సంఘం కార్మికులు పాల్గొన్నారు

# మెదక్ జిల్లా కేంద్రంలో ఐఐ ఎఫ్ఎల్ గోల్డ్ లోన్స్, ఫైనాన్స్ పున:ప్రారంభం

## బ్యాంక్ మేనేజర్ విజయ్ కుమార్ వెల్లడి



**మెదక్ ప్రతినిధి నవభూమి-** మెదక్ జిల్లాలోని ప్రజలకు అత్యవస నిమిత్తం ఐఐఎఫ్ఎల్ బ్యాంక్ గోల్డ్ లోన్స్ ఇవ్వనున్నట్లు ఐఐఎఫ్ ఎల్ బ్యాంక్ మేనేజర్ విజయ్ కుమార్ ఓ ప్రకటన లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదక్ జిల్లా కేంద్రంలో ప్రజల అవసరాల నిమిత్తం బంగారం పై రుణాలు అందించేందుకు పట్టణంలో రాందాస్ చౌరస్తా లోని యనియన్ బ్యాంక్ పై అంతస్తులో నూతనంగా ఐఐఎఫ్ఎల్ బ్రాంచ్ పున ప్రారంభించినట్లుతెలిపారు. ఈ బ్రాంచీ లో బంగారం పై రుణాలు తక్కువ వడ్డీ తో ఇవ్వడం తో పాటు పర్సనల్ లోన్స్, హెూమ్ లోన్స్ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. మా కార్యాలయం సెల్: ఉదయం 9గం. నుండి సాయంత్రం 7 గం. వరకు సేవలు అందించనున్నట్లు వెల్లడించారు. 95509 36260 కాల్ చెయ్యగలని ఆయన తెలిపారు.కావున ఖాతాదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆయన వెంట మెదక్ జిల్లా ఐఐఎఫ్ఎల్ బ్రాంచ్ సిబ్బంది స్వాతి,ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

# స్వచ్ఛత హి సేవలో బస్టాండ్ శుభ్రం

**చొప్పదండి, సెప్టెంబర్ 21 (నవభూమి):** స్వచ్ఛత హి సేవ లో భాగంగా మాస్ స్కేల్ క్లీన్లీనెస్ డ్రైవ్ కార్యక్రమం సందర్భంగా చొప్పదండి ఆర్టీసీ బస్టాండ్ ను శుభ్రం చేశారు. ఏక్ పేడ్ మా కే నామ్ కార్యక్రమం కింద మర్లవాడ నుంచి తొగురు మామిడి కుంట దారిలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నీరజ, కమిషనర్ నాగరాజు, కౌన్సిలర్ కొట్టే అశోక్, మేనేజర్ ప్రశాంత్ కుమార్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# పిల్లలకు సరైన పోషక పదార్థాలు ఇవ్వాలి

- పిల్లలు వయసుకు తగ్గట్టుగా బరువు ఉండాలి
- కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్.మౌనిక
- జాదురావుపేటలో ఉచిత ఆరోగ్య వైద్య శిబిరం
- నస్తూరుపల్లిలో అంగన్వాడీ కేంద్రం సందర్శన







**కాటారం,సెప్టెంబర్ 21 నవభూమి ప్రతినిధి:** కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల సబ్ సెంటర్ లో శనివారం రోజున డ్రై డే కార్య క్రమాలు నిర్వహించారు.నష్టూరుపల్లి గ్రామం లోని అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి బరువు తక్కువగా ఉన్న పిల్లలను గుర్తించి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి,వారికి సరైన పోషక పదార్థాలు అందజేయాలని తెలిపారు. పిల్లలకు సరైన పోషక పదార్థాలు ఇవ్వనట్లైతే పిల్లలు ఎదగడం జరుగదు అని తెలియజేసారు.పిల్లల వయసుకు తగ్గట్టుగా బరువు ఉండాలని అవగాహన కల్పించారు.జాదురావుపేట గ్రామంలో శనివారం రోజున డ్రై డే కార్యక్రమం నిర్వహించి, ఉచిత ఆరోగ్య వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి అవసరం ఉన్న వారికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.గ్రామంలో డ్రై డే కార్యక్రమం నిర్వహించి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని గ్రామ ప్రజలకు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసు కోవాలని,దోమలు కుట్టకుండా, పుట్టకుండా తగు జాగ్రత్తలు తీసు కోవాలని, పరిసరాల్లో కొబ్బరి బోండాలు,పాత టైర్లు,ప్లాస్టిక్ కవర్లు లేకుండా చూసు కోవాలని సూచించారు. మన ఇంటి చుట్టూ పరిసరాలు పరిశుభ్రంగా లేకపోతే డెంగ్యూ,మలేరియా,టైఫాయిడ్, కలరా, చికెన్ గున్యా వ్యాధులు వ్యాప్తి చెందుతాయని తెలిపారు. గర్భిణీ స్త్రీలు,బాలంతలకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.ప్రజలు జ్వరం వచ్చిన వెంటనే ఆరోగ్య కార్యకర్తను గాని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను గాని సంప్రదించాలని,అశ్రద్ధ చేయకూడదని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాటారం ఏంఎల్ఏచ్ పి డాక్టర్ తిరుపతి రెడ్డి, ఏఎన్ఎం కె.శ్యామల,సుజాత,స్వరూప,ఆశ,ఆశా వర్కర్ వెంకటమ్మ,అంగన్వాడి టీచర్ లు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక మాద్యమాలు సమాజహితం కోసం ఉపయోగపడాలి

- ఇన్ స్టాగ్రాం సహాయంతో రూ.21లక్షలు సహాయం చేసిన కురవి యువకుడు.
- రఘును అభినందించి, సత్కరించిన జిల్లాఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్







**కురవి సెప్టెంబర్ 21నవభూమి:** సోషల్ మీడియా ప్రస్తుతం ప్రతిఒక్కరికి అందుబాటులోకి వచ్చిందని, సామాజిక మాద్యమాలను సక్రమంగా వినియోగించడం ద్వారా సమాజహితం కోసం ఉపయోగపడేలా చూడాలని మహబూబాబాద్ జిల్లాఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్ కోరారు. నర్సింహులుపేట మండలం బొజ్జన్నపేట గ్రామానికి చెందిన ఓ..మహిళ ఆకస్మాత్తుగా మరణించడంతో ఆమె ఇద్దరు పసిపిల్లలు దిక్కులేనివారయ్యారు. ఈ..అంశాన్ని మహబూబాబాద్ జిల్లా కురవి మండలకేంద్రానికి చెందిన గంగరబోయిన రఘు తన ఇన్ స్ట్రాగ్రాం ఖాతాలో పోస్ట్ చేసి దాతలు ఆదుకోవాలని కోరారు.పెద్ద ఎత్తున దాతలు స్పందించడంతో రూ.21లక్షల రూపాయలు ఆ.. అత్యంత నిరుపేదకుటుంబానికి ఆర్ధికసహాయంగా అందింది. ఈ..విషయం తెలుసుకున్న మహబూబాబాద్ జిల్లాఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్ గంగరబోయిన రఘును మహబూబాబాద్ లోని తన చాంబర్ లో శనివారం ప్రత్యేకంగా కలిసి అభినందించి శాలువకప్పి సత్కరించారు. మహబూబాబాద్ రూరల్ సిఐ సర్వయ్య, కురవి ఎస్ఐ సతీష్ లు కూడా రఘును సత్కరించి అభినందించారు . అంగవైకల్యంతో బాదపడుతున్న వారికి దాతల సహకారంతో వీల్ చైర్లు అందజేయడం, ఆపదలో, ఇబ్బందులలో ఉన్నవారికి ఆర్ధికచేయూతను అందజేయడం వంటి ఎన్నో కార్యక్రమాలు సోషల్ మీడియా ద్వారా చేస్తున్న రఘు భవిష్యత్ లోనూ ఇలాంటి కార్యక్రమాలు చేయాలని ఎస్పీ సూచించారు. మత్తుమందుల వాడకం, గంజాయి, బెల్లం వంటి నిషేదితవస్తువుల అక్రమరవాణా, సైబర్ నేరాల నియంత్రణ, ఈవ్ టీజింగ్ కు అడ్డుకట్ట వంటి అంశాలను సోషల్ మీడియా వేదికగా ప్రచారం చేయాలని ఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్ సూచించారు. తనను గుర్తించి అభినందించి, ఆశీస్సులు అందించిన జిల్లాఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్ కు గంగరబోయిన రఘు ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు. ఈ..కార్యక్రమంలో రూరల్ సిఐ సర్వయ్య, కురవి ఎస్ఐ సతీష్, టియుడబ్లుజే ఐ జే యు జిల్లా అధ్యక్షుడు చిత్తనూరి శ్రీనివాస్, దుడ్డెల వినోద్ తదితరులు పాల్గొన్నారు

## కాటారంలో రోడ్డు ప్రమాదం.. వ్యక్తి మృతి



**కాటారం,సెప్టెంబర్ 21 నవభూమి ప్రతినిధి:** కాటారం మండలం లోని పోతులవాయి – సుబ్బయ్యపల్లె గ్రామాల మధ్యలో శనివారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇబ్రహీంపల్లె గ్రామానికి చెందిన గువ్వల రవి (35) అనే వ్యక్తి మృతి చెందాడు.కాటారం మండల కేంద్రం లోని చింతకాని క్రాస్ వద్ద హమాలి పని ముగించుకుని ఇబ్రహింపల్లె తన ఇంటికి బైక్ పై తిరిగి వెళ్తున్న క్రమంలో గుర్తు తెలియని వాహనం ఢీకొట్టి వెళ్లి పోవడంతో రవి రహదారి పై గాయాల తో క్రింద పడి పోయాడు.స్థానికులు గమనించి ఆసుపత్రి కి తీసుక పోయే లోపే మరణించినట్టు స్థానికులు తెలిపారు.ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సివుంది.మృతునికి భార్య,ముగ్గురు పిల్లలు ఉన్నారు.కూలి పని చేసుకుని జీవనం కొనసాగించే రవి మృతి పట్ల గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి.

## ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో సభ్యత్వాల నమోదు






**కాటారం,సెప్టెంబర్ 21 నవభూమి ప్రతినిధి:** కాటారం మండలంలోని చదినపల్లి గ్రామ పంచాయతీ పరిది లోని దంతలపల్లిలో శనివారం రోజున ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి అంగోతు సుగుణ ఆద్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మహిళా సభ్యత్వాలు నమోదు చేశారు. గ్రామంలో మహిళలు చురుకుగా పాల్గొని కాంగ్రెస్ పార్టీ సభ్యత్వాలు నమోదు చేసుకున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి అంగోతు సుగుణ, చింతకాని మాజీ ఎంపీటీసీ ఉడుముల విజయ రెడ్డి,డిఎంసిసి జనరల్ సెక్రటరీ ఏలుబాక సుజాత, మహిళా కార్యకర్తలు,గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## వయోవృద్ధులకు అవార్డులు దరఖాస్తుల స్వీరకణ

**ఖమ్మం నగరం, నవభూమి, సెప్టెంబర్21:** ఖమ్మం జిల్లా లోని విశిష్ట సేవసందిస్తున్న వయోవృద్ధులకు, సంస్థలకు ఆక్టోబర్ 1, 2024 అంతర్జాతీయ వయోవృద్ధుల దినోతవము సందర్భముగా పురస్కారాలు అందిస్తున్నామని జిల్లా, మహిళా, శిశు, వికలాంగుల వయోవృద్ధుల సంక్షేమ అధికారి కే. రాంగోపాల్రెడ్డి ఒక ప్రకటనలో తెలిపినారు. డైరెక్టర్, వికలాంగుల వయోవృద్ధుల సంక్షేమశాఖ, హైదరాబాద్..

# ధరణి సమస్యలు వెంటనే పరిష్కరించాలి

- ప్రభుత్వ భూముల పరిరక్షణ బాధ్యత తహసీల్దారులది.
- నవంబర్ 9, 10 తేదీలలో ప్రత్యేకత ఎస్ఎస్ఆర్ క్యాంపులు.
- 2025 జనవరి 1 వరకు 18 సంవత్సరాలు నిండే వారందరూ ఓటర్ నమోదుకు దరఖాస్తు చేసుకోవాలి.
- అక్టోబర్ 29న ఓటరు జాబితా డ్రాఫ్ట్ రోల్ ప్రకటన
- కలెక్టరేట్లో అధికారులతో కలెక్టర్ సమీక్ష.



**సంగారెడ్డి బ్యూరో నవభూమి:** ధరణి సమస్యలు వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారులను ఆదేశించారు.

కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లాలోని రెవెన్యూ అధికారులతో ధరణి, ఓటరు ఇంటింటి సర్వే , ఎల్ఆర్ఎస్, ప్రభుత్వ భూముల పరిరక్షణ తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. మండలాల వారీగా పెండింగ్లో ఉన్న ధరణి ఫైళ్లను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు.

రెవెన్యూ అధికారులు ఇరిగేషన్ అధికారులు సమన్వయంతో హెచ్ఎండిఏ పరిధిలో గుర్తించిన చెరువుల మ్యాపులను సిద్ధం చేయాలి కంచెలను ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రభుత్వ భూములను గుర్తించి కాపాడాలన్నారు.జిల్లాలో పిహెచ్సి సెంటర్లు ఏర్పాటుకు, విద్యుత్ సబ్స్టేషన్ ఏర్పాటుకు ప్రభుత్వ భూములను గుర్తించాలన్నారు.

ప్రతి గ్రామంలో ఐ హెచ్ ఎస్ 100% పూర్తి చేయాలని ఎంపీడీవోలను ఆదేశించారు దీనిపై ప్రత్యేక శ్రద్ధ వహించి మండలాల్లో జరిగే సంతల్లో సామూహిక టాయిలెట్స్ కు అవసరమైన తల సేకరణకు ప్రతిపాదనని సిద్ధం చేయాలన్నారు.

అధికారులు గ్రామాలు లో పర్యటించి సమస్యలు వెంటనే పరిష్కరించాలన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు చేస్తేనే సమస్యలు తగ్గుతాయని అన్నారు

మళ్లీ అధిక వర్షాలు పడే అవకాశాలు ఉన్నందున సంబంధిత అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

ఓటరు జాబితా ఇంటింటి సర్వే నిర్ణీత గడువులోగా పూర్తి అయ్యేలా చూడాలన్నారు ఈనెల 26వ తేదీలోగా 100% సర్వే పూర్తయ్యేలా చూడాలన్నారు. ఎస్ ఎస్ ఆర్ 20 25 లో భాగంగా ఓటర్ జాబితా సవరణ కోసం కొనసాగుతున్న ఇంటింటి సర్వేను పక్కాగా నిర్వహించాలని అధికారులు ఆదేశించారు. జిల్లాలో కొనసాగుతున్న ఓటర్ నమోదు ఓటర్ జాబితా సవరణ ఇంటింటి సర్వే పోలింగ్ స్టేషన్ల నిర్వహణ ఏర్పాట్లు ఓటర్ జాబితాలో మార్పులు, చేర్పులకు దాఖలైన దరఖాస్తుల పరిశీలన తదితర అంశాలలో నియోజకవర్గాల వారీగా ప్రగతిని సమీక్షిస్తూ ఆర్డీవోలకు,తహసిల్దారులకు

కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఇంటింటి సర్వేకు ఈనెల 26 నాటితో గడువు ముగియనున్న నేపథ్యంలో ఇంటింటి సర్వే ను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా 100% పూర్తయ్యాలా క్షేత్రస్థాయిలో రెవెన్యూ అధికారులు, బిఎల్ఓ లను పర్యవేక్షించాలని,

క్షేత్రస్థాయిలో బిఎల్వోలు ప్రతి ఇంటికి వెళ్లి జాబితాను సరిచేయాలని,మరణించిన వారి పేర్లు తొలగించాలని, పేర్లు చిరునామాలు వంటివి ఏవైనా మార్పులు ఉంటే పక్కాగా నమోదు చేయాలని బి ఎల్ వోలు ఈ మార్పులు చేర్పులను ప్రత్యేక యాప్ లో నమోదు చేయాలని సూచించారు ఆన్లైన్లో వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీల జరపాలన్నారు.

డ్రాఫ్ట్ పబ్లికేషన్ చేసే సమయానికి ఓటరు సవరణ జాబితా సమగ్రంగా రూపొందించబడితే తదుపరి అభ్యంతరాల కు అంతగా ఆస్కారం ఉండదు అన్నారు. ప్రతి ఓటరుకు ఏ పోలింగ్ కేంద్రం పరిధిలో తన ఓటుహక్కు ఉందో అనే వివరాలు తెలిసే విధంగా బి ఎల్ వో లు సూపర్వైజర్లు అవగాహన కల్పించి ఓటర్లలో చైతన్యం పెంపొందించేందుకు స్విప్ ఆక్టివిటీస్ ద్వారా విద్యాసంస్థలు సామాజిక మాధ్యమాలు బస్టాండ్లు రద్దీ ప్రదేశాలలో విస్తృత ప్రచారం నిర్వహించాలన్నారు . ఇంటింటి సర్వేకు వెళ్లిన సమయంలో ఎస్ఎస్ఆర్ 20 25 ఓటర్ జాబితాలో ఫోటో చిరునామా సరిగా ఉందా లేదా అన్నది ఒకటికి రెండు సార్లు సరిచూసుకోవాలన్నారు.

పోలింగ్ కేంద్రాలను సందర్శించి మౌలిక సదుపాయాలైన తాగునీరు, మరుగు దొడ్లు,విద్యుత్ ప్రహరీ గోడ తదితర వసతులు సరిగా ఉన్నాయా లేదా అన్న విషయాన్ని ముందుగానే పరిశీలించుకోవాలని అధికారులకు సూచించారు ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సమర్థవంతంగా నిర్వహించేలా అన్ని విధాల అధికారులు సన్నద్ధమై ఉండాలన్నారు బూతు స్థాయి అధికారులు సూపర్వైజర్లు ఎన్నికల విభాగం సంబంధించిన రిజిస్టర్ లను సక్రమంగా నిర్వహించాలన్నారు షెడ్యూల్ ప్రకారం ఎన్నికల కమిషన్ సూచించిన విధంగా కార్యకలాపాలు నిర్వహించాలని అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహిస్తూ నవంబర్ 9,10 తేదీలలో ప్రత్యేక క్యాంపులను బిఎల్వోలు అన్ని పోలింగ్ కేంద్రాలలో ఓటర్ లిస్ట్ లతో సిద్ధంగా ఉండి క్యాంపులు నిర్వహించాలన్నారు ఓటర్ లిస్ట్ ను పరిశీలించి ఫారం నెంబర్ 6, 7,8 లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు 20 25 జనవరి 1 నాటికి 18 సంవత్సరాల వచ్చే వారందరికీ ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. ఎందుకు అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకారం తీసుకోవాలని బిఎల్వోలకు ఆదేశించాలని రెవెన్యూ అధికారులకు సూచించారు అర్హులైన వారు ఆన్లైన్లో కూడా దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ సూచించారు ఈనెల 29న ఓటరు జాబితా డ్రాఫ్ట్ రోల్ ప్రకటించనున్నట్లు తెలిపారు.

ఈ నెల 29 నుండి నవంబర్ 28వ తేదీ లోపం రెండు పర్యాయాలు పోలింగ్ బూత్ స్థాయిలో స్పెషల్ క్యాంపెయిన్ నిర్వహించడం జరుగుతుందన్నారు డ్రాఫ్ట్ రోల్ లో ఏవైనా అభ్యంతరాలు ఉంటే స్పెషల్ క్యాంపెయిన్స్ సందర్భంగా దరఖాస్తు చేసుకుంటే వాటిని పరిశీలించి సవరించడం జరుగుతుందన్నారు.

తాసిల్దార్ లో తమకు వచ్చిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా రెవెన్యూ అధికారులు పటిష్టమైన నిఘాను ఏర్పాటు చేయాలన్నారు ఎక్కడైనా ప్రభుత్వ భూములు అన్యాకుమార్తమైతే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటిని సంరక్షించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు చంద్రశేఖర్ , మాధురి సంబంధిత జిల్లా అధికారులు,జిల్లాలోని ఆర్డీవోలు తాసిల్దారులు పాల్గొన్నారు.



## ఫీల్డ్ అసిస్టెంట్ ఉద్యోగి దయ్యపు బాలకృష్ణ ఆకస్మిక మృతి





**వీపనగండ్ల సెప్టెంబర్ 21 నవభూమి-** వీపనగండ్ల మండల కేంద్రానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ దయ్యపు(41) బాలకృష్ణ ఆకస్మికంగా చనిపోయారు. మృతునికి భార్య శిల్ప, చిన్న వయసు గల ఇద్దరు కుమారులు ఒక కుమార్తె ఉన్నారు. కుటుంబ సభ్యుల వివరాల శుక్రవారం తెల్లవారుజామున ఉదయం రెండు గంటలకు తెల్లవారితే శనివారం శ్వాసకు సంబంధించిన ఇబ్బంది అవుతుందని తెలుపగా వెంటనే స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రానికి చికిత్స కోసం తీసుకెళ్లామని అక్కడ ఉన్న ఆస్పత్రి సిబ్బంది సలహా మేరకు మెరుగైన వైద్య చికిత్స కోసం వనపర్తి జిల్లా కేంద్రానికి తీసుకెళ్లామని అక్కడి నుండి వారి సలహా మేరకు హైదరాబాదుకు మెరుగైన చికిత్స కోసం తీసుకు వెళ్తుండగా మార్గ మధ్యలోనే కన్నుమూశారు. విషయం తెలుసుకున్న డి ఆర్ డి ఓ అధికారి ఉమాదేవి, ఏ.పీ.డి సుల్తాన్, హెచ్. ఆర్. మేనేజర్ వెంకటయ్య, ఏ.పీ.వో, టి ఏ ఉద్యోగులు మరియు తదితర కార్యాలయ సిబ్బంది మృతుడి కుటుంబానికి సానుభూతి తెలిపారు. అంత్యక్రియల నిర్వహణ ఖర్చు కోసం విలువ వేల రూపాయలు అందజేశారు. ప్రభుత్వం నుంచి వచ్చే వచ్చే ఆర్థిక సహాయం త్వరగా కుటుంబ సభ్యులకు అందజేసే విధంగా ప్రయత్నం చేస్తామని తెలిపారు. ఎంతో సౌమ్యుడిగా పేరు ప్రఖ్యాతలు ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్ ఉద్యోగి చనిపోవడం పట్ల కాలనీవాసులు స్థానికులు శోకసముద్రంలో మునిగిపోయారు.

## యూనియన్ బ్యాంకు వద్ద చోరీ

**చొప్పదండి, సెప్టెంబర్ 21 (నవభూమి):** బ్యాంకులో అవసరాల నిమిత్తం కుదువబెట్టి డబ్బులు తీసుకుందామని తెచ్చిన బంగారం చోరీకి గురైన సంఘటన శనివారం చొప్పదండి లో జరిగింది. చొప్పదండి మండలం భూపాలపట్నం గ్రామానికి చెందిన పులి రాధ అనే మహిళ ఆరు తులాల బంగారు ఆభరణాలు తీసుకొని యూనియన్ బ్యాంకు వెళ్లింది. వాటిని తాకట్టు పెట్టి లోన్ తీసుకునేందుకు అవసరమైన జిరాక్స్ ల కోసం బయటకు వెళ్లి రాగా ఆరు తులాల బంగారం ఉన్న ప్లాస్టిక్ కవర్ మాయమైంది. ఎవరో గుర్తుతెలియని వ్యక్తి తన బంగారం చోరీ చేశారని రాధ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సైజి అనూష తెలిపారు

## పిడుగు పాటుతో రెండు పాడి గేదెలు మృతి

**గార్ల, నవభూమి, సెప్టెంబర్ 21:** పిడుగు పాటు తో రెండు పాడి గేదెలు మృతి చెందిన సంఘటన గార్ల మండలం ఆంగోతు తండా సమీపంలో శనివారం తెల్లవారుజామున జరిగింది. మండలం పరిధిలోని గోపాల పురం గ్రామానికి చెందిన చింతల కోటేశ్వరరావు తన రెండు పాడి గేదెలను మేతమేసేందుకు శుక్రవారం విడిచి పెట్టగా రాత్రైన ఇంటి రాకపోవడంతో గాలింపు చేపట్టగా బీడు భూములో విగత జీవులుగా పడి ఉన్నాయి. దీంతో అనుమానం వచ్చి పశు వైద్యుడి రప్పించి శవ పరీక్ష నిర్వహించగా పిడుగు పాటు తో మృతి చెందినట్లు నిర్ధారించినట్టు కోటేశ్వరరావు తెలిపారు. వీటి విలువ సుమారు రెండు లక్షల రూపాయల దాకా ఉంటుందని రైతు కోటేశ్వరరావు రోదిస్తూ వివరించారు.

## అన్నారుగూడెంలో పోషక మాస ఉత్సవాలు

**తల్లాడ, నవభూమి, సెప్టెంబర్ 21:** తల్లాడ మండలం అన్నారుగూడెం లోని అంగన్వాడి కేంద్రం ఐదు లో శనివారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషక మాసోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ అన్నారుగూడెం సెక్టార్ సూపర్వైజర్ కె.సత్యావతి పోషకాహారం ప్రయోజనాల గురించి గర్భిణీలు బాలింతలకు అవగాహన కల్పించారు.

## సమాజ మార్పుల్లో భాగంగా ప్రజల్లో సమానత్వాన్ని పెంపొందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది

■ తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్









**వికారాబాద్, సెప్టెంబర్ 21: నవభూమి జిల్లా ప్రతినిధి-** సమాజ మార్పులో భాగంగా ప్రజల్లో సమానత్వాన్ని పెంపొందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలంగాణ రాష్ట్ర శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. శనివారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా నిఘా మరియు పర్యవేక్షణ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధ్యక్షన జరిగింది. ఈ సందర్భంగా ఎస్సీ , ఎస్టీల అత్యాచారాల కేసులకు సంబంధించిన విషయాలపై సమీక్షించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సభాపతి మాట్లాడుతూ... నేర ప్రవృత్తి, వివక్షకు తావులేని సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. అత్యాచార నిరోధక చట్టాన్ని పకడ్బందీగా అమలు పరచాలని ఆయన తెలిపారు. అత్యాచార కేసులకు సంబంధించి పోలీస్ అధికారుల సహకారం తీసుకుంటూ సమన్వయంతో సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని డివిఎంసి సభ్యులకు సూచించారు. దళితులు ఎలాంటి వివక్షకు గురికాకుండా, వారిలో మనస్తైర్యాన్ని పెంపొందించేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన సూచించారు. గ్రామాల్లో ఎస్సీ ఎస్టీ అత్యాచార చట్టం ప్రాముఖ్యతను కళాబృందాల ద్వారా అవగాహన కల్పించాలని ఆయన అధికారులు సూచించారు. ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు తావునీయకుండా నిష్పక్షపాతంగా బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు సూచించారు. బాధిత కుటుంబాలకు చెల్లించాల్సిన నష్టపరిహారాన్ని అతి తొందరలో ఇవ్వడం జరుగుతుందని సభాపతి హామీ ఇచ్చారు. జిల్లాలో కేసులను తగ్గించే దిశగా చర్యలు తీసుకోవాలని అదేవిధంగా మూడు నెలలకు ఒకసారి తప్పనిసరిగా డివిఎంసి సమావేశాలు నిర్వహించాలని సభాపతి అధికారులకు సూచించారు. ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టంపై ప్రభుత్వ కార్యాలయాల్లో, గ్రామాల్లో సూచిక బోర్డులను ప్రదర్శింపచేయాలని అధికారులకు ఆయన సూచించారు. ప్రతి నెల పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించి సమస్యల పరిష్కారానికి పోలీస్, రెవెన్యూ అధికారులు కృషి చేయాలని ఆయన తెలిపారు. ఎస్సీ , ఎస్టీల భూ సమస్యలపై దృష్టి సారించి పరిష్కార దిశగా పనిచేయాలని సభాపతి సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుధీర్ , డిఎస్సిడిఓ మల్లేశం, డిబీసీడిఓ ఉపేందర్, డిటిడిఓ కమలాకర్ రెడ్డి, డిఎఫ్ఓ వెంకన్న, డీఎస్ఓ మోహన్ బాబు, కమిటీ సభ్యులు అనంతయ్య, జగదీష్, దస్తప్ప, కిరణ్ రోనాల్డ్, సురెందర్‌లు పాల్గొన్నారు

## ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరోగ్యానికి పథకాలను అర్హులకు అందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలి

■ పరిగి ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి



**వికారాబాద్ సెప్టెంబర్ 21 నవభూమి జిల్లా ప్రతినిధి-** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఆరు గ్యారెంటీ పథకాలను అర్హులందరికీ దక్కే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని పరిగి ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి పేర్కొన్నారు శనివారం పూడూర్ మండల కేంద్రంలో జరిగిన అధికారుల సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోకి అధికారులు స్వయంగా వెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి అసలైన లబ్ధిదారులను గుర్తించాలని ఆయన సూచించారు గ్రామాల అభివృద్ధికి అవసరమైన ప్రణాళికలు తయారు చేసి పంపించాలని అన్నారు నిజమైన లబ్ధిదారులకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు గ్రామాల్లో పారిశుధ్యం త్రాగు నీటి వశకు విద్యుత్ సమస్య ఇందిరమ్మ ఇండ్లు వంటివి సమస్యలు లేకుండా చేసేది తీసుకోవాలన్నారు పరిగి నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దే విధంగా ఎన్ని నిధులైన ఖర్చు పెట్టి అభివృద్ధి పరుస్తానని అన్నారు వికారాబాద్ జిల్లాకు చెందిన ముఖ్యమైన రెడ్డి శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ జిల్లా వాసులో ఉన్నందున పరిగి ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని ఆయన హామీ ఇచ్చారు అనంతరం బి ఆర్ ఎస్ పార్టీ నుండి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో 100 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు ఎమ్మెల్యే వారికి పార్టీ కండువాళ్లు కప్పి స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ సతీష్ రెడ్డి మండల తాసిల్దార్ భరత్ గౌడ్





ఎంపీడీవో పాండు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సురేందర్ సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి మాజీ ఎంపీటీసీ తాజ్ సల్మా బేగం ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## శాంతి, ఐక్యమత్యమే మహాబలం..!

**జహంగీర్ పీర్ దర్గాలో మిలాద్ ఉన్ నబి వేడుకలు**

**ర్యాలీకి హాజరైన శంషాబాద్ ఏసిపి శ్రీనివాస్ రావు, కొత్తూర్ పోలీసు అధికారులు**

**ర్యాలీకి సంఘీభావం ప్రకటించిన మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి**

**షాద్ నగర్ నుండి కాంగ్రెస్ మైనార్టీ నేతలు మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, మహమ్మద్ ఇబ్రహీం, గిరిజన కోఆర్డినేటర్ రఘు, హరినాథ్ రెడ్డి హాజరు**



**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** శాంతి, సౌభ్రాతృత్వం, ఐక్యమత్యమే మహాబలమని ప్రతి ఒక్కరు మొహమ్మద్ ప్రవక్త (సల్లెల్లాహు అలైహి వసల్లెం) బోధించిన సన్మార్గంలో నడవాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. శనివారం కొత్తూరు మండలం ఇన్ముల్ నర్వ గ్రామంలో ఏక్ మినార్ మజీద్ నుండి హజరత్ జహంగీర్ పీర్ దర్గా వరకు కడప పీర్ భాయ్ ల ఆధ్వర్యంలో స్థానిక మైనార్టీ యువత భారీ ర్యాలీ ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శంషాబాద్ ఏసిపి శ్రీనివాసరావు తదితర పోలీసు అధికారులు హాజరుకాగా, కొత్తూరు మండల మాజీ జెడ్పిటిసి కాంగ్రెస్ సీనియర్ నేత మామిడి శ్యాంసుందర్ రెడ్డి, కాంగ్రెస్ పిసిసి సభ్యులు మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్, మహమ్మద్ ఇబ్రహీం, గిరిజన ఆదివాసి రాష్ట్ర కోఆర్డినేటర్ పి. రఘునాయక్, సీనియర్ నేత హరినాథ్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి మిలాద్ నబీ ర్యాలీ ప్రదర్శనకు సంబంధించిన ప్రత్యేక ప్రార్థనలను చేసి బాబాకు దట్టీలు సమర్పించారు. అనంతరం స్థానిక నాయకులు ముఖ్య అతిథులు ప్రజలకు అన్నదానం చేశారు. ఇనుముల్ నర్వ గ్రామం నుండి అంగరంగ వైభవంగా భారీ ఎత్తున వందలాదిమంది మైనార్టీ యువత వాహనాలపై ర్యాలీ ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమానికి గుర్రాలపై పచ్చజెండాలను ఊపుతూ యువత ప్రత్యేకంగా ఆకట్టుకుంది. కడప పీర్ భాయ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎసిపి శ్రీనివాసరావు ప్రతి ఒక్కరు ఐకమత్యంగా శాంతి సౌభ్రాతృత్వంతో జీవించాలని కోరారు. మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి మాట్లాడుతూ.. మైనార్టీ యువత ఇంత పెద్ద ఎత్తున కార్యక్రమం చేపట్టడం అభినందనీయమని మహమ్మద్ ప్రవక్త పై ముస్లింలకు ఉన్న ప్రేమ అభిమానాలు గౌరవం ప్రదర్శించారని తెలిపారు. పిసిసి నేత మహమ్మద్ అలీ ఖాన్ బాబర్ మాట్లాడుతూ.. మహమ్మద్ ప్రవక్త సూచించిన సన్మార్గంలో ప్రతి యువకుడు నడవాలని ఇంత గొప్ప కార్యక్రమం చేసినందుకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా మొహమ్మద్ ఇబ్రహీం మాట్లాడుతూ.. యువతకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని చెప్పారు. గిరిజన రాష్ట్ర కోఆర్డినేటర్ పి రఘునాయక్ మాట్లాడుతూ సమాజంలో శాంతి సామరస్యం వెల్లివిరిసేందుకు ముస్లిం యువత ఇంత పెద్ద ఎత్తున ప్రదర్శన నిర్వహించడం వల్ల సమాజంలో మంచి సంకేతాలు వెళ్తాయని ఆశించారు. స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో జహంగీర్ పీర్ దర్గా అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఇక్కడి మైనార్టీ యువతకు ఉపాధి ఇతర మౌలిక సదుపాయాల దృశ్య ఎమ్మెల్యే శంకర్ సహకారం అండ ఎల్లవేళలా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సోదరులు పాల్గొన్నారు.

## 28న మెదక్‌లో జిల్లా స్థాయి క్రీడోత్సవాలు

- **ఇందిరాగాంధీ స్టేడియం, పీఎన్?ఆర్? స్టేడియంలో క్రీడాపోటీల నిర్వహణ**
- **మెదక్ జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి వై.దామోదర్?రెడ్డి**



**మెదక్ జిల్లా (నవభూమి):-** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ప్రాధాన్యతనిస్తూ ఈనెల 28వ తేదీన జిల్లా కేంద్రమైన మెదక్? పట్టణంలోని ఇందిరాగాంధీ స్టేడియం, పీఎన్?ఆర్? స్టేడియంలలో జిల్లా స్థాయి క్రీడా పోటీలను నిర్వహించనున్నట్లు జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి వై.దామోదర్?రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. దీనికి సంబంధించి జిల్లా స్థాయి విజయోత్సవాలకు సంబంధించి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాస్థాయి ఈనెల 28న ఉదయం 10 గంటల నుంచి జిల్లా కేంద్రం మెదక్?లోని ఇందిరా గాంధీ అవుట్ డోర్ స్టేడియంలో నిర్వహించే క్రీడలకు 15 సంవత్సరాల నుంచి 28 సంవత్సరాల వయస్సు గల యువతీ యువకులకు పోటీలు నిర్వహించడం జరుగుతుందని, అలాగే సాంస్కృతిక విభాగం పోటీలను ఇందిరా గాంధీ అవుట్ డోర్ స్టేడియంలో నిర్వహించనున్నట్లు వివరించారు. క్రీడలకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి... జానపద నృత్యం (బృందం) (Folk Dance Group), జానపద నృత్యం (వ్యక్తిగత/సోలో) (Folk Dance Solo), జానపద గీతాలు (బృందం) (Folk Song Group), జానపద గీతాలు (వ్యక్తిగత / సోలో) (Folk Song Solo), అలాగే... హస్తకళలు, వస్త్రం, ఆగ్రో ఉత్పత్తులు, కథా రచన, పెయింటింగ్, డిక్లమేషన్/ఎల్యుకేషన్ పోటీలను స్థానిక పీఎన్?ఆర్? ఇండోర్? స్టేడియంలో నిర్వహించడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ క్రీడలు ఆయా మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్వహించడం జరుగుతుందని... ప్రథమ స్థానంలో గెలుపొందిన ఒక జట్టును జిల్లా స్థాయిలో ఎంపిక చేసి రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీలకు పంపడం జరుగుతుందని... రాష్ట్ర స్థాయి పోటీలలో ఎంపికైన వారు 2025 జనవరి 12వ తేదీ నుంచి 2025 జనవరి 16వ తేదీ వరకు జరిగే జాతీయ స్థాయి పోటీలకు పంపడం జరుగుతుందని దామోదర్?రెడ్డి తెలిపారు. ఈ క్రీడల్లో పాల్గొనే వారి అర్హతలు జిల్లా స్థాయి పోటీలలో పాల్గొనే యువతీ యువకులు మెదక్ జిల్లా నివాసులుఅయి ఉండి వయస్సు పోటీ నిర్వహించు తేదీ నాటికీ 15 సంవత్సరాల నుంచి 28 సంవత్సరాల లోపు కలిగి ఉండాలని... గత మూడు సంవత్సరాల్లో నిర్వహించబడిన జాతీయ యువజన ఉత్సవాల్లో పాల్గొన్న యువతీ, యువకులు లేదా గ్రూపులు ఈ పోటీలలో పాల్గొనేందుకు అనర్హులని ఆయన వివరించారు. క్రీడల్లో అర్హులైన వారు పాల్గొనదల్చినట్లయితే మూడు పాస్ పోర్ట్ సైజు ఫోటోలు. సామూహిక ప్రదర్శనల ఫొటోలు, జానపద నృత్యం (బృందం) వారు ఒక్కో బృందంలో 10 మంది మాత్రమే ఉండాలని... ప్రదర్శనలో జానపద నృత్యలు భారతీయ సంప్రదాయానికి అనుగుణంగా ఉండాల్సిందిగా...ప్రదర్శనకు 15 నిమిషాల సమయం మాత్రమే ఉంటుందన్నారు. అలాగే జానపద నృత్యం (వ్యక్తిగత/సోలో)లో ఒక్కో బృందంలో 5 మంది మాత్రమే పాల్గొనాలని... ప్రదర్శనలో జానపద నృత్యాలు భారతీయ సంప్రదాయానికి అనుగుణంగా ఉండాలని... ప్రదర్శనకు 15 నిమిషాలు సమయం మాత్రమే ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. జానపద గీతాలు (బృందం) ఒక్కో గ్రూపులో 10 మంది మాత్రమే ఉండాలని... ప్రదర్శనలో జానపద గేయాలు భారతీయ సంప్రదాయానికి అనుగుణంగా ఉండటంతో పాటు సినిమా పాటలకు అనుమతిలేదని తెలిపారు. జానపద గీతాలు (వ్యక్తిగత/ సోలో) ఒక్కో బృందంలో 5 మంది మాత్రమే ఉండాలని.. ప్రదర్శనలో జానపద గేయాలు భారతీయ సంప్రదాయానికి అనుగుణంగా ఉండాల్సిందిగా సినిమా పాటలు అనుమతించబడవని తెలిపారు. దీంతో పాటు గ్రూపు విభాగాల్లో యువతీ యువకులు పాల్గొనవచ్చని వాయిద్య పరికరాలు పోటిలో పాల్గొనే కళాకారులు వెంట తీసుకురావాల్సిందిగా లైవ్ ప్రదర్శన చేసిన వారికి ప్రాధాన్యం ఉంటుందన్నారు. ఈ పోటీలలో పాల్గొనే వారికి ఉచితంగా మధ్యాహ్న భోజన సౌకర్యం ఏర్పాటు చేయడం జరుగుతుందని జిల్లా యువజన, క్రీడల అధికారి దామోదర్?రెడ్డి తెలిపారు. ఈ అవకాశాన్ని అర్హులైన కళాకారులు, యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు.

## అంటువ్యాధులపై అవగాహనే ముఖ్యం

- **జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ భాస్కర్ నాయక్**



**టేకులపల్లి సెప్టెంబరు 21 నవభూమి ప్రతినిధి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ భాస్కర్ నాయక్ సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను శనివారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి, సిబ్బందికి తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఉద్యోగులందరూ క్షేత్రస్థాయిలో సమయపాలన పాటిస్తూ, ఆశా కార్యకర్తలతో కలసి గృహ సందర్శనలు, ప్రజలతో సమావేశాలు ఏర్పాటు, పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు ఆరోగ్య విద్యా బోధనలు తరచూ చేయాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ పరిశుభ్రమైన ఆహారము, నీరు, మంచి పోషకాహారం తీసుకోవాలన్నారు. గాలి ద్వారా వచ్చే అంటూ వ్యాధులను ప్రజలకు అర్థమయ్యే విధంగా ఆరోగ్య విద్యా బోధన చేస్తూ, ఈ సీజన్లో వచ్చే వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలని, వ్యాధుల బారిన పడి ప్రజల ఆరోగ్యము డబ్బు సమయం వృధా కాకుండా ప్రజలను చైతన్య పరచడమే పారామెడికల్ వైద్య సిబ్బంది ప్రధాన బాధ్యతని పేర్కొన్నారు. ఆసుపత్రిలోని ప్రధాన విభాగాలన్నింటినీ ఆయన పరిశీలించారు. వార్డులో చికిత్స పొందుతున్న రోగులను, వారికి అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ఆయనతో పాటు జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ బాలాజీ నాయక్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారి డాక్టర్ కందుల దినేష్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వజ్జా పార్వతి, ఆరోగ్య విస్తరణ అధికారి దేవా, నర్సింగ్ ఆఫీసర్ జగదాంబ, సూపర్వైజర్లు పోరండ్ల శ్రీనివాస్, నాగుబండి వెంకటేశ్వర్లు, గుజ్జ విజయ, కౌసల్య, సింగ్, దనసరి రాంబాబు, అరుణాదేవి తదితరులు ఉన్నారు.

## పొట్టి శ్రీరాములు పేరు తొలగింపు సరియైనది కాదు

**జూలురుపాడు,సెప్టెంబర్ 21 (నవభూమి)-** తెలుగు విశ్వవిద్యాలయానికి అమరజీవి పొట్టి శ్రీరాములు పేరును తొలగించాలనే ప్రభుత్వ నిర్ణయం పై పునరాలోచన చేయాలని తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యవర్గ సభ్యులు పెండ్యాల విజయభాస్కర్ అన్నారు. శనివారం ఒక ప్రకటన చేస్తూ భాషా ప్రయుక్త రాష్ట్రాల కోసం తెలుగు మాట్లాడే వారికి ప్రత్యేక రాష్ట్రం కావాలని 56 రోజులు ఆమరణ నిరహార దీక్షతో అసువులు బాసిన పొట్టి శ్రీరాములు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సాధించి తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని కాపాడారని అన్నారు.స్వాతంత్రోద్యమంలో చురుకుగా పాల్గొని మహాత్మా గాంధీ ప్రశంసలు అందుకున్నారని అటువంటి వ్యక్తి ఏ ప్రాంతానికో రాష్ట్రానికో చెందిన వ్యక్తి కాదని అన్నారు.